## డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలి



3 లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట



# తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలుచేస్తాం



రైతులు ఆదైర్యపడవద్దు.. ప్రతి గింజ కొంటాం

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అకాల వర్షంతో తడిసిన వరిధాన్యాన్ని పూర్తిగా కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని.. రైతులు ఆదైర్యపడవద్దని సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ అన్నారు. రాష్ట్ర ఆహార,పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్‌చౌహాన్ మంగళవారం జిల్లాలోని కొమురవెల్లి, కొండపాక మండలం దుద్దేడలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి రైతులు, వ్యాపారులు, అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సివిల్ సప్లయ్ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగికాలంలో పండించిన వరిధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషిచేస్తుందన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తామన్నారు. వరిధాన్యాన్ని విక్రయించేందుకు రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండ ఉండేందుకు సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు పంపించేందుకు డిఆర్‌డిఎ, సివిల్ సప్లయ్, రవాణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు డబ్బులకు ఏలాంటి ఇబ్బంది లేదన్నారు. నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ దృష్టి అంతా యాసంగి కోనుగోళ్లపై సారించిందని, రైతులు ఏలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. ధాన్యం కొనుగోళ్లను అధికారులు పూర్తి స్థాయిలో సమీక్షించాలని సూచించారు. సమయానికి వరిధాన్యం తీసుకొని సమయానికి బియ్యాన్ని అందించాలని రైస్ మిల్లర్లకు సూచించారు. డిఫాల్ట్ రేషన్ మిల్లర్లకు ఒక గింజ వరిధాన్యాన్ని ఇవ్వమని,జిల్లా యంత్రాంగానికి సహకరించే మిల్లర్లను ప్రోత్సహిస్తామన్నారు. రైస్ మిల్లులో వరిధాన్యం కోత ఉండదన్నారు. రైతులకు నమ్మకం కలిగిస్తే సంతోషిస్తారని, మిల్లర్లకు మంచి పేరు పుణ్యం వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి తనూజ,జిల్లా మేనేజర్ హరీష్. డిఆర్‌డిఓ జయదేవ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా రవాణాశాఖ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జనగామ ఆర్‌డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ వరకే పోస్టల్ బ్యాలెల్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఒక్క రోజే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునేవారు వినియోగించుకోవాలన్నారు. ప్రతి రోజు జరిగిన పోలింగ్ ప్రక్రియను ఎన్నికల పోర్టల్‌లో లోడ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కేంద్రంలో తాగునీరు, విద్యుత్ తదితర మౌళిక వసతుల గురించి ఆరా తీశారు. హెల్ప్ డెస్క్, పనితీరును పర్యవేక్షించారు. రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. సంబందిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ ఆర్‌డిఓ డి కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జడ్‌పి సీఈఓ అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# రాత్రిపూట ఇసుక అక్రమ దందా







## రూ.3500 ఇస్తేనే ఇసుక లారీల్లో నింపేది

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఏటూర్ నాగారం మండలంలోని మానసపల్లి ఇసుక క్వారీల నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఇలాంటి వే బిల్లులు లేకుండా రేసింగ్ కాంట్రాక్టర్లు టిఎస్ఎండిసి అధికారులు కుమ్మక్కై అక్రమంగా ఇసుకను సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకుంటూ అందిన కాడికి దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఇసుక క్వారీలను ఏర్పాటు చేసి ఆదివాసీల అభివృద్ధికి ఇసుక మేటలు తొలగించి రైతుల అభివృద్ధికి పాటుపడుతుంటే, ఇదే అదునుగా భావించిన టిఎస్ఎండిసి అధికారులు ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఇసుక క్వారీలో అంతులేని దందాను కొనసాగిస్తున్నారు. క్వారీలో లారీలల్లో అదన బకెట్ల దందాతో పాటు. లారీలో ఇసుక నింపాలంటే రూపాయలు 3500. లారీ డ్రైవర్ల వద్ద బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇసుక క్వారీల వద్ద ఇలాంటి వే బ్రిడ్జిలు లేవు. వై జంక్షన్ వద్ద ఉన్న వే బ్రిడ్జి నిరు ప్రయోజనంగా మారాయి. మామూళ్ల మత్తులో పడి అధికారులు ఇసుక క్వారీ సైట్ ఇన్చార్జీలు నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవడం వెనుక అంతర్యం ఏమిటి. రాత్రిపూట తరలిస్తున్న వ్యవహారంలో అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇసుక క్వారీలలో జరుగుతున్న అవినీతి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని క్వారీలను రద్దు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### నిబంధనలకు పాత

గోదావరి నది పరివాహక ప్రాంతంలో విచ్చలవిడిగా అక్రమ ఇసుక తవ్వకాలు సాగుతున్నాయి. దీంతో పర్యావరణ వ్యవస్థలకు విలువైన జీవవైవిద్యానికి తీరని నష్టం వాటిల్లుతోంది. పర్యావరణ అనుమతులు పొందకుండా నిర్వహిస్తున్న. ఇసుక క్వారీలను నిలిపివేయాలని. పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. నిబంధనలు అతిక్రమించి నది గర్భంలో లోతుగా ఇసుకను తవ్వేస్తున్నారు. లీజులు సరిహద్దులు మితిమీరి తవ్వకాలకు పాల్పడుతున్నారు. భారీ యంత్రాలతో సాగుతున్న ఇసుక తవ్వకాలలో రోజు వారీగా టన్నులకు తీసుకు తరలిపోతుంది. ఇసుక క్వారీలలో సీసీ కెమెరాలు. కంప్యూటర్ బిల్లులు. వాహనాల జిపిఎస్ టాకింగ్. వినియోగించకుండా నిబంధన ఉల్లంఘనకు పాల్పడుతున్నారు.

### రూ.3500 ఇస్తే లారీలో ఇసుక నింపుతున్నారు



ఏటుర్ నాగారం మానసపల్లి ఇసుక క్వారీలో లారీలో ఇసుక నింపడానికి ఇసుక కాంట్రాక్టర్లు రూపాయలు 3500 తీసుకొని ఇసుకను నింపుతున్నారు. డబ్బులు ఇవ్వక పోతే లారీలను పక్కకు పెట్టిస్తున్నారు.

### డబ్బులు ఇచ్చిన రసీదు చూపించాలి

ఇసుక కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని డిడి తీసుకొని ఇసుక క్వారీ వద్దకు వచ్చి ఆన్లైన్ రసీదును ఇసుక క్వారీలో ఇసుకను లోడ్ చేసే ప్రాంతం వద్ద ఇసుక రేసింగ్ కాంట్రాక్టర్లు కారు లో కూర్చొని తమ వద్ద ఉన్న ఆన్లైన్ రసీదు తీసుకొని, రూ.3500 ఇస్తే వారు లారీ నెంబర్ వేసి వారు సంతకం చేసి ఇచ్చిన రసీదు ఆధారంగా లారీల్లో ఇసుక నింపుతున్నారు. ఇసుక క్వారీ నుండి బయటికి వెళ్లే ముందు ఇసుక రేజింగ్ కాంట్రాక్టర్ వద్ద పనిచేసే సూపర్వైజర్లు వే బిల్లు ఇస్తూన్నారు.

## మానవత్వానికి మారు పేరుగా జఫర్గడ్ ప్రజలు



ప్రజాపక్షం/జఫర్గడ్ : మండల కేంద్రానికి చెందిన మంచోజు రమేష్ చారి సీనియర్ వెల్డర్ గత రెండు, మూడు రోజుల నుండి విపరీతంగా ఎండలు కొట్టడంతో సోమవారం రాత్రి వడదెబ్బకు గురై మృతిచెందడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ మృతిచెందాడన్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు వారికి తోచినంత సహాయం చేయడంతో పార్థివ దేహానికి దహన సంస్కారాలకు గ్రామంలో చందాల రూపంలో రూ.32,850, 1 క్వింటాల్ బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట : దళిత సామాజిక వర్గంలో యువతలో మంచి క్యాడర్ కలిగిన వ్యక్తి గిద్దల రమేష్ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మంగళవారం సొంత గూటికి చేరుకున్నారు. మండలంలోని పడమటి కేశపురం గ్రామ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో వారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి ముందు ఉంటానని తెలియజేశారు.

### దెబ్బతిన్న ఇళ్లకు, పంటలకు నష్టపరిహారం అందించాలి : సిపిఎం

ప్రజాపక్షం/బచ్చన్నపేట : మంగళవారం సాయంత్రం మండలంలో కురిసిన వర్షానికి ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలకు, కూలిపోయిన ఇళ్లకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా నాయకులు గొల్లపల్లి బాపురెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని. ఇల్లు కూలిపోయిన వారికి వెంటనే ఇల్లు కట్టించి ఇవ్వాలని, ఈదురుగాలులకు రాలిపోయిన మామిడి తోటలకు ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అకాల వర్షంతో నష్టపోయిన బాధితులకు ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/బచ్చన్నపేట : అకాల వర్షంతో నష్టపోయిన గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన వల్లాల శ్రీనివాస్, పిట్టల నర్సయ్య కుటుంబాలకు బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్, కమిటీ సభ్యులు తక్షణ సాయంగా ఒక్కరికి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ మా పరిస్థితిని చూసి మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన దాతలకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గంగరబోయిన మహేందర్, వల్లా సత్యనారాయణ, బొమ్మ జనార్ధన్, నీల నవీన్, నీల కృష్ణ, చింతల కరుణాకర్, మామిడాల నర్సింహులు, సోల బాలరాజు, దుండ కేశవులు, గంగరబోయిన ఐలయ్య, బులగం నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకల్‌లో బిఆర్‌ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి మద్దతుగా ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, ఎంపీటీసీ లతా వెంకటేష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులంతా కలిసి మంగళవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట్రామిరెడ్డి కుమారుడు సుజిత్ రెడ్డి, వంటేరు విజయవర్ధన్ రెడ్డిలు హాజరై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ గత పది సంవత్సరాల లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ, వెంకటరామిరెడ్డి కి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గతంలో కలెక్టర్ గా ఉన్నప్పుడు ఎంతోమంది నిరుపేదలకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించారని అన్నారు.



అలాగే 100 కోట్లు తో ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించనున్నట్లు తెలిపారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే కార్ గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వర్గంటి రాహుల్ రెడ్డి, నాయకులు పంజా భిక్షపతి ముదిరాజ్, కనిగిరి రవికుమార్, నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, మాజీ వార్డ్ నెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాడర్ కలిసి వస్తేనే బండికి అవకాశం



ప్రజాపక్షం/కమలాపూర్ : భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్న మమ్మల్నీ కొన్ని రాజకీయ పార్టీలు వర్గాల పేరిట విభజిస్తూ ప్రజలలో లేని అపోహలు కల్పిస్తున్నారని బిజెపి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ కో కన్వీనర్ మాట్ల రమేష్ మండిపడ్డారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రాత్రికేయులతో మాట్లాడుతూ....ప్రధాని నరేంద్ర మోడీ, బండి సంజయ్ గెలుపే తమ ముందున్న లక్ష్యమని, తప్పుడు దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. కమలాపూర్ మండలంలో బిజెపి కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థి బండి సంజయ్ కి అత్యధిక ఓట్లు వేయించి గెలిపించుకుంటామని తెలిపారు. కొన్ని యూట్యూబ్ ఛానల్, పత్రికలు తమపై విషయం చిమ్ముతున్నాయని అలాంటి కథనాలు రాయద్దని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుకుంట్ల రంజీత్, ఇజ్జగిరి సంపత్, పాక కుమారస్వామి, నరిగే ఓదెలు, అద్బుత రావు, బుర్ర కరుణాకర్, సద్దనూరి సదానందం, నరిగే రాజు కుమార్, పుల్ల రామస్వామి, శోభన్ పాల్గొన్నారు.

## కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రజాపక్షం/కొడకండ్ల : వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాకాల గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సి మాట్లాడుతూ మీరే మా బలం, మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటా ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరిని మా కుటుంబంలా భావిస్తామన్నారు. పాలకుర్తి గడ్డపై పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఓటేస్తే తుంగలో తొక్కినట్టేనని, దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలన్నారు. మీ అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.




ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని ఇంకా ఎన్నో చేసుకోవాల్సిన పనులున్నాయన్నారు.మీ అందరినీ కాపాడుకునే బాధ్యత మాదని ఇక నుండి ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, పాకాల గ్రామ పార్టీ అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి, కడగుట్ట తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మహేష్ నాయక్, జిల్లా నాయకులు, పాలకుర్తి యోజక అధ్యక్షులు రాజేష్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోదీ నియంతృత్వ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నియంతృత్వ, మతతత్వ విధానాలను అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో గద్దె దించాలని ఇండియా కూటం నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజుల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. దేశంలో మోడీ 10 సంవత్సరాలలో దేశానికి చేసిందేమీ లేదని, మళ్లీ మూడో సారి అధికారంలోకి రావడం కోసం మతతత్వ విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ నిర్వీర్యం చేశాడని కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ఆధాని, అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్నాడని మండిపడ్డారు. పది సంవత్సరాల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదని దేశంలో యువత నిరుద్యోగంతో మగ్గిపోతున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో ఏర్పాటు చేసిన విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అనేక విభజన హామీలను మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించలేదని, కేంద్ర విద్యాలయాలు ఏమాత్రం ఏర్పాటు చేయలేదని అన్నారు. బిజెపి 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను మార్చే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి మతతత్వ విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్పాలని అన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్యం రానున్న ఎంపీ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా నాయకులు అప్పం కిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సతీష్, వేముల శ్రీకాంత్, జోసఫ్ సిపిఎం నాయకులు కె. రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వాన



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షం మంగళవారం దంచి కొట్టింది. గాలి దుమారంతో పాటు మెరుపులు,పిడుగులతో వర్షం జిల్లా వ్యాప్తంగా కురిసింది. మంగళవారం సాయంత్రం నుండే వేగంగా వీచిన గాలులకు రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయి. సుమారు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులతో నగరం,పట్టణ ప్రాంతాలలో రోడ్లపై చెట్ల కొమ్మలు, హోర్డింగులు విరిగి పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు కాలనీలు, గ్రామాలలో గాలి దుమారానికి కరెంట్ స్థంభించిపోయింది. అకస్మాత్తుగా కురిసిన వర్షంతో గ్రామాలలో పలు చోట్ల రైతుల కల్లాల వద్ద ధాన్యం తడిచి ముద్దయింది. సాయంత్రం నుండి ప్రారంభమైన వాన రాత్రి వరకు కురిసింది. హన్మకొండ జిల్లాతో పాటు వరంగల్, జనగామ,ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాలలో వర్షం కురిసింది. కాగా మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి,ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేశారు

## కాంగ్రెస్‌లోకి చేరికలు



ప్రజాపక్షం/బచ్చన్నపేట : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు భారీగా కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరుగుతుందని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ డైరక్టర్ గడిపె ప్రభాకర్, మాజీ డైరక్టర్ గడిపె సిద్ధ నర్సయ్య, మాజీ సర్పంచ్ సుగుణ, మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాజు కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లనాగుల వెంకటాచారి, గ్రామ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, నిడిగొండ శ్రీనివాస్, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, శంకరయ్య, శివ, అజయ్, అభి, రాములు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను పరిశీలించిన ఎంపిడిఓ

### మే 10 లోపు పనులు పూర్తి చేయాలి



ప్రజాపక్షం/కమలాపూర్ : అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎంపికైనా 21 పాఠశాలల్లో మరమ్మత్తు పనులు మే 10 లోపు పూర్తి చేయాలని ఎంపిడివో బాబు ఆదేశించారు. కమలాపూర్ మండలంలోని ఆదర్శ పాఠశాలను మంగళవారం ఎంపిడివో బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కమలాపూర్ మండలంలో 21 అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ పాఠశాలల్లో త్రాగునీరు వసతి, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటి పాఠశాల మరమ్మత్తు పనులు, మౌళిక సదుపాయాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు వెలుగు వివో అధ్యక్షులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పనులు చేపట్టాలని అన్నారు. ఈ పనులను మే 10 లోపు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను, వెలుగు వివో లను ఎంపిడివో బాబు ఆదేశించారు.

## పిడుగుపడి ఒకరు మృతి



ప్రజాపక్షం/కొండపాక : పిడుగుపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.కుకునూర్‌పల్లి ఎస్ఐ పి.శ్రీనివాస్ కథనం మేరకు కుకునూర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేశం(33) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే బర్రెలకు పాలు పితకడం కోసం వెళ్లగా కురిసిన వర్షంతో బావి వద్ద ఉన్న చెట్టుకిందకు వెళ్లి నిల్చున్నడు ఆకస్మాత్తుగా పిడుగు పడడంతో మల్లేశం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కెసిఆర్ రైతు వ్యతిరేకి : కొమ్మూరి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** తెలంగాణను దోచుకొని దాచుకున్న కేసీఆర్ రైతు వ్యతిరేకి, ఆయన మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. భువనగిరిలో బిజెపి, బిఆర్‌ఎస్ ఎన్ని ఎత్తులు వేసిన చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జనగామలోని జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ దేవగౌడ, టిపిసిసి కార్యదర్శి జయప్రకాష్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగుతున్న అభివృద్ధిని చూసి అనేక మంది బిజెపి, బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. మంగళవారం చిటకోడూరు మాజీ ఎంపిటిసి ప్రశాంత్ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్‌ఎస్‌కు రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా బచ్చన్నపేట మండలం కట్కూర్ నుండి 50 మంది చేరారన్నారు. ప్రతి రోజు చేరికల పరంపర కొనసాగుతుందని, ఇది అంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, ఆరు గ్యారెంటీల అమలు చేసేనని అన్నారు. ఆగస్టులో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం




ఖాయని తెలంగాణ రైతాంగం గుర్తించాలన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత లిక్కర్ మాఫియాలో తిహార్ జైల్లో ఉంటే బాధపడాల్సింది పోయి సిగ్గులేకుండా బస్సు యాత్ర చేస్తున్నాడన్నారు. బిడ్డ జైల్లో ఉందన్న బాధ కేసీఆర్‌కు లేదని ఎద్దేవా చేశారు. దోచుకొని దాచుకున్న వ్యక్తుల్లో ప్రపంచంలోనే కేసీఆర్ కుటుంబాన్ని మించిన వారు లేరన్నారు. ఆ నీచ కుటుంబాన్ని చూస్తే ప్రజలు తిట్టిపోస్తున్నారన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకే మిత్తీలు కడుతుంటే హామీలు అమలు చేయడం లేదని కొడుకు, అల్లుడితో సహా అందరు గగ్గోలు పెడుతున్నారన్నారు. తాను నిలదేస్తేనే రైతుబంధు డబ్బులు వేస్తున్నారని చెప్పడంలో అర్థం లేదన్నారు. అగస్టులో రుణమాఫీ చేస్తే తాము నిలదీయడం వలనే మాఫీ చేశారని చెప్పినా ఆచ్చర్యం లేదన్నారు. తెలంగాణను మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజల నమ్మరన్నారు. పార్లమెంట్‌లో బిజెపి చేసిన నల్ల చట్టాలకు మద్దతు ఇచ్చిన కేసీఆర్‌కు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, ఆయన రైతు వ్యతిరేకని మండిపడ్డారు. తెలంగాణలో 17 స్థానాలకు 16 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. లీగల్ సెల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ దేవగౌడ మాట్లాడుతూ న్యాయం, అన్యాయం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని న్యాయమూర్తులు చెప్పిన మాటలు మర్చిపోయారా అంటు గుర్తు చేశారు. రెజ్లింగ్‌లో జరిగిన ఆఘాయిత్యాలపై జరిగిన ఆందోళన మీ అఘాయిత్యాలకు నిదర్శణం కాదా..రేవణ్ణ వేల మందితో జరిపిన అశ్లీల సంఘటనలు మీ ప్రభుత్వంలో జరిగిన అకృత్యాలకు నిదర్శణం కాదా అని మండిపడ్డారు. గత 10 ఏండ్లలో బిజెపి, బిఆర్‌ఎస్ చేసిందేమి లేదని, వారు చేయనిది రేవంత్‌రెడ్డి వంద రోజుల్లో చేసి చూపించాడన్నారు. అందుకే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి అనుచరుడు కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/తొర్రూరు :** పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఎ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అనుచరుడు తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి ఎంఎల్‌ఎ యశస్వినీ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ యశస్వినీ రెడ్డి, ఇంచార్జ ఝాన్సీరెడ్డిలు మాట్లాడుతూ రాబోయే కాలంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది, నిలిచేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరవకముందే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్‌కు క్యూ కడుతున్నారని, గేట్లు తెరిస్తే ఆపార్టీ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ ఖాళీ అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా కృషి చేయాలని, కొత్త పాత కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఈనెల 13న జరిగే ఎంపి ఎన్నికలలో కాంగ్రెస్‌కు పాలకుర్తిలో 50వేల మెజార్టీని తీసుకరావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాయపర్తి మండలం సన్నూరు గ్రామంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచార కార్యక్రమం



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాయ మల్లేష్‌లు అన్నారు. మంగళవారం చామల కిరణ్ గెలుపు కోరుతూ పట్టణంలోని 24వ వార్డులో శివాలయం, పాత కుర్మవాడ, నాగుల కుంట, పాత బీట్‌బజార్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఇర్షాద్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.దేశంలో జరిగే అవాంఛనీయ సంఘటనలకు ముగింపు పలకాలంటే కాంగ్రేస్ పార్టీ ని గెలిపాంచాలని,కాంగ్రేస్ హయాంలో నేరస్థులు జైలుకు వెళ్లారని తెలిపారు.బిజేపి ప్రభుత్వం వచ్చాక నేరస్థులు జైలు బయటకు వచ్చారని వారు పార్లమెంట్ సభ్యులయ్యారని విమర్శించారు.బిజేపి గత పది సంవత్సరాలుగా అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చేసిన హామీ నేటికీ నెరవేరలేదని దేశంలో ప్రతి పౌరుని శాతాలో 15 లక్షలు జమ చేస్తామని నమ్మించి మోసం చేసిందని తెలిపారు.దేశంలో



కాంగ్రేస్ ప్రభుత్వం వస్తే పుస్తెలు అమ్ముకోవాల్సి వస్తుందని స్వయంగా ప్రధాని అనడం విడ్డూరంగా ఉందని గత 55 సంవత్సరాలుగా ఎంతమంది పుస్తెలు అమ్ముకున్నారో తెలియజేయాలని డిమాండ్ చేసారు.ఇంటెలిజెన్స్ నివేదికలను మోదీ పట్టించుకోకపోవడంతో పుల్వామాలో 45 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. బిల్కిస్ బానోతో పాటు 13 మంది మహిళా గర్భవతులను చంపి దారుణ హత్యాకాండకు పాల్పడింది మోదీ హయాంలోనే అని విమర్శించారు. ప్రజలు ప్రాజాస్వామ్యాన్ని కాపాడాలంటే కాంగ్రేస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలి



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** డిస్ట్రిబ్యూషన్ కేందర్రంలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, మెటీరియల్ పంపిణీకి ఏలాంటి ఇబ్బందులు రావొద్దనిజిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయు స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించే ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి 12వ తేదీన ఎన్నికల సామాగ్రి అందించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కరోజు ముందుగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుతుందని భూపాలపల్లి నియోజక వర్గ వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు ఎర్పాటు చేశామని, వాటిని 30 సెక్టర్లుగా విభజించడం జరిగిందని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో 30 కౌంటర్లు ఏర్పాటు చేసి కౌంటర్ల ద్వారా ఎన్నికల విధులలో పాల్గొనే పిఓలు, ఏపిఓలు, ఓపీఓ లు సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ల ద్వారా అందించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి మంచి భోజన వసతులు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ , మున్సిపల్ కమిషనర్ , తహసిల్దార్, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల :** కాంగ్రెస్‌పార్టి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ యువజన నాయకులు ఏడెల్లి శ్రావణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జాల్బాయి తండాలో వారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని యువ నాయకుడు కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిలుకలు సంపత్, ఎస్సీ సెల్ నాయకులు థామస్, గ్రామశాఖ అధ్యక్షుడు రవి పాల్గొన్నారు.



## ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** వరంగల్ బీజేపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపి బూత్ అధ్యక్షులు కేమిడి పరుశరాములు,



ముత్యాల కృష్ణ, కేలపు నాగరాజులు పిలుపునిచ్చారు. మంగళవారం స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని మండల కేంద్రంలో బీజేపి గ్రామ ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలని వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్రమోదీని మూడోసారి ప్రధాన మంత్రి చేయాలంటే ఎంపీగా ఆరూరి రమేష్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏదునూరి నాగరాజు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కేమిడి వీరస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడ శ్రీను, ఉపాధ్యక్షుడు కేమిడి నాగరాజు, గ్రామ కార్యదర్శి ఎడ్ల వసంత్‌కుమార్, మండల నాయకులు జుట్టు యాకు, పులకరం యాకయ్య, పల్లపు కార్తీక్, ఆకుల నాగరాజు, ఆరె శ్రీను, గడ్డం వెంకటేష్, బోయిని కరుణాకర్ పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మృతుల కుటుంబాలకు చేయూత



**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసయేషన్ సంయుక్తంగా ఇటీవల మృతిచెందిన మండల ఫోటోగ్రాఫర్స్ రాసమల్ల యాకస్వామి, ఊడుగుల రవీందర్ కుటుంబాలకు భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు వద్నాల లింగమూర్తిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మృతిచెందిన యాకస్వామి, రవీందర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాకస్వామి కుటుంబానికి రూ. 1లక్ష 75వేలు, రవీందర్ కుటుంబానికి రూ.1లక్ష 65వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కామిని రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కొన్నె సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి తాండ్ర ప్రవీణ్, జిల్లా ఆర్గనైజర్ రాసమల్ల మల్లేష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ పాల్గొన్నారు.

## చొక్కాలు మార్చినట్లు పార్టీలు మార్చే వారిని ఓడించండి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** చొక్కాలు మార్చినట్లు పార్టీలు మార్చే వారిని ఓడించాలని సిపిఎం జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ ఓటర్లను కోరారు. మంగళవారం మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వయించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కొందరు అవకాశవాద రాజకీయాలు చేస్తూ చొక్కాలు మార్చినట్లు పార్టీలు మారుస్తున్నారన్నారు. నీతి నిజాయితీలో పనిచేసే వారు ఒక్క కమ్యూనిస్టులే అన్నారు. భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి గా పోటీ చేస్తున్న జహంగీర్‌కు ఓటు వేసి గెలిపించాని కోరారు. జహంగీర్ కష్టజీవుల పక్షాన నిలబడే వ్యక్తి అని అన్నారు. బిజెపికి హామీలు విస్మరించడం తప్ప మరేమీ తెలియదన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు, స్వీస్ బ్యాంకులో నల్లధనం వెలికితీసి ప్రతి ఒక్కరి ఖాతాలు 15లక్షల రూపాయలు వేస్తామన్న మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బిజెపి మత విద్వేశాలు రెచ్చగొడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు కన్నెబోయిన రాజు, బండి రాజులు, శ్రీరాములు, గట్టయ్య, గుర్రం మల్లయ్య, రాజు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పస్రా ఎస్ఐ



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేట మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు ముందస్తుగా తనిఖీలు చేస్తున్నామని పస్రా ఎస్ఐ కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని మచ్చాపూర్, చల్వాయి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వేయడానికి వీలుగా అవసరమైన ఏర్పాట్లను పోలిస్‌శాఖ ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ర్యాలీని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ ములుగు కేంద్రంలో ములుగు స్థూపం వద్ద మొదలు అయ్యే భారీ ర్యాలీకి 4000 మంది కార్యకర్తలతో డప్పు చప్పుళ్ళతో, బంజారా కోయ, డోలు వాయిద్యాలతో నిర్వహించబడే ఈ భారీ ర్యాలీకి మహబూబాబాద్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌కి మద్దతుగా జాతీయ కార్యవర్త సభ్యులు గరికిపాటి మోహన్‌రావు వస్తున్నారు కావున మండలాధ్యక్షుడు, జిల్లా పదాదికారులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అజ్మీరా సీతారాంనాయక్‌కు కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ప్రభారి నరోత్తంరెడ్డి, తక్కళ్ళపల్లి దేవేందర్‌రావు, మహబూబాబాద్ కోకన్వీనర్, నగరపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జవహర్‌లాల్, రాజు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీచంద్రమౌళీశ్వర స్వామి కల్యాణం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర సముదాయంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ప్రతిష్ట గావించుకుని 40 రోజుల పూర్తయిన సందర్భంగా మండలాభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మంగళవారం తెల్లవారుజామున చంద్రమౌళీశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనంతరం రుద్ర హోమం, చంద్రమౌళీశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ సముదాయం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకోగా, స్వామివారి నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేయగా, ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకట కృష్ణ, రాజశేఖర్ శర్మ, మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్, వెంకట్రాం రెడ్డి, నూక బిక్షపతి గుప్త, శ్రీరాం రంగయ్య, నాగిరెడ్డి, తదితరులు పాల్గొని భక్తుల సౌకర్యాల కల్పనలో నిమగ్నమయ్యారు.

# జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ఎంపీ ఎన్నికలలో బాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది. మంగళవారం మెదక్ పట్టణం 6వ వార్డులోని జమ్మికుంటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హరిత నర్సింగ్ రావు నేతృత్వంలో మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే మెదక్ సంక్షేమం,అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాలనీ వాసులను కోరారు. ఎంపీ ఎన్నికల్లో హస్తం పార్టీ మెదక్ సీటు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోర్దార్‌గా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం

## మామిడ్యాల్‌లో గిరిజనులతో నృత్యం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** వర్గల్, ములుగు మండలాల్లో మంగళవారం మెదక్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వంటిమామిడి, తునికి బొల్లారం, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, ములుగులో బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్ షో లో భాగంగా మామిడ్యాల్ లో గిరిజన మహిళలతో కలిసి నీలం మధు నృత్యం చేశారు. ప్రచారం రథంలో ఎంపీ అభ్యర్థి అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు తమళ్ళి శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సలీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడపల్ల కృష్ణ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ కుంట్ల లక్ష్మ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ పోషిరెడ్డి, మాజీ మండల పార్టీ ఆద్యక్షుడు శ్రీనివాస్ గుప్త, నాయకులు ఎడ్ల పోచయ్య, భూపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు నల్ల శ్రీనివాస్, బుడిగే సంజీవులు, తుడుం గోపాల్, న్యాలపల్లి బాబు, అర్జున్, అలాగే వర్గల్ లో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మోహన్, కళావతి విద్యాకుమార్, నాయకులు ప్రభుదాస్ గౌడ్, తోట ముత్యాలు, తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా..

అందరికీ అందుబాటులో ఉండి, మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ములుగు, వర్గల్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఇందిరాగాంధీ పోటీ చేసిన గడ్డ నుంచి తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తెచ్చి అభివృద్ధికి బాటలు వేశారని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న పాలకులు పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఎంతమందికి డబుల్ బెడ్ రూములు కట్టించిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు భూములు, ఇండ్లు ఇచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల కరెంటుతో పేదలకు మేలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఎంపీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం నిధులతో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలోచించి ఓటేయాలని సూచించారు. బహిలంపూర్ గ్రామంలో పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామానికి కలెక్టర్ ను గ్రామ తీసుకొచ్చి సమస్యలన్నీ పరిష్కరించేందుకు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. అలాగే వర్గల్ మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంఘం అధ్యక్షులు నానపురం నర్సింలు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీరామ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ పెద్దపీట



**ప్రజాపక్షం/గజ్వేల్ :** గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శేరిపల్లిలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రాధాన్యత ఇవ్వగా, కేంద్రం కేటాయించిన నిధులను అప్పటి సీఎం కేసీఆర్ పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం కాగా, మభ్యపెట్టే మాటలతో సీఎం రేవంత్ రెడ్డి పబ్బం గడుపుకుంటున్నట్లు విమర్శించారు. ముఖ్యంగా రైతుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించడం కేటాయించకపోవడంతో పాటు పంట రుణమాఫీ అమలులో వాయిదాలు ప్రకటిస్తుండడం సిగ్గుచేటని నిలదీశారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి పనుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ రూ 10 లక్షల కోట్లు కేటాయించగా, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బిజెపిపై దుమ్మెత్తి పోస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీరామ్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్ , మండల బిజేపి మహిళ మోర్చా అధ్యక్షురాలు శృతి గౌడ్, నాయకులు నాగరాజు గౌడ్ , ప్రదీప్ గౌడ్, రవీందర్ గౌడ్, తిరుపతి రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి యశ్వంత రెడ్డి పాల్గొన్నారు.

# వెంకట్రాంరెడ్డికి మెజారిటీ ఇచ్చి కెసిఆర్ గౌరవం పెంచుదాం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకొని కెసిఆర్ కుటుంబం లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు గజ్వేల్ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం విమర్శించారు. మంగళవారం కొడకండ్లలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఎంపీపీ ఉపాధ్యక్షులు కృష్ణా గౌడ్, పార్టీ నేతలు పండరి రవీందర్రావు, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, అశోక్ కుమార్, కుడిత్యాల భాస్కర్, రమేష్ గౌడ్ తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. గజ్వేల్ నుండి భారీ మెజార్టీ ఇచ్చి గులాబీ అధిపతి కేసీఆర్ ప్రతిష్టను మరింత పెంచుదామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మభ్యపెట్టే మాటలు నమ్మి ఓటు వేస్తే నష్టపోతామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం నిర్దేశ క్రమంలో టిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని, తద్వారాన్ని రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ఓటు వేస్తే నిండా ముంచినట్లు తెలిపారు. కరెంటు కష్టాలు, తాగునీటి ఇబ్బందులు, సాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విమర్శించారు. కష్టకాలం కాంగ్రెస్ తోనే గుర్తొస్తుందని స్పష్టం చేశారు. వెంకట్రాంరెడ్డిని గెలిపిస్తే కెసిఆర్ చేసిన అభివృద్ధికి తోడు అన్ని రంగాల్లో గజ్వేల్ మరింత అభివృద్ధి సాధిస్తుందని, నిస్వార్థంగా సేవలు అందించడానికి ముందుకు వచ్చిన మాజీ కలెక్టర్, బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించాలని వివరించారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** వెంకటాపురం మండలంలోని, విఆర్‌కెపురం, రాచపల్లి, మల్లాపురం, మోట్లగూడెం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సయ్యద్ హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ చిడం మోహన్‌రావు, ఎంపిటిసి గార్లపాటి రవి, ఎంపిటిసి సీతాదేవిల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపురం కాంగ్రెస్ నాయకులైన సయ్యద్ హుస్సేన్ గ్రామాలలో ప్రజలతో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపికి ఓటు వేస్తే తుంగలో తొక్కినట్లే దేశం అభివృద్ధి చెందాలంటే రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని అసెంబ్లీ ఎన్నికలలో మీ గ్రామాల నుండి అత్యధిక మెజారిటీ అందించారు. పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు మంచి మెజారిటీ అందించాలని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామని, హస్తం పార్టీకి ఓటు వేసి మన అభ్యర్థి బలరాం నాయకుడిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ చిడం మోహన్‌రావు, ఎంపిటిసి రవి, ఎంపిటిసి సీతాదేవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి తోట మల్లికార్జున్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బొగట విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరికలు




**ప్రజాపక్షం/గజ్వేల్ :** వర్గల్ మండల బిజెపి అధ్యక్షులు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అంబర్‌పేట గ్రామానికి చెందిన పలువురు నేతలు బిజేపీలో చేరారు. పార్టీ బాధ్యులు బాల్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేత చర్యలు, దేశ సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వందల సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రామాలయ నిర్మాణంతో హిందువులు పెద్ద ఎత్తున బిజెపికి మద్దతు పలుకుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తీ కేంద్రం ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, రాజేష్, శ్రీపతి, ఆంజనేయులు, ప్రవీణ్, దుర్గేష్ పాల్గొన్నారు.

# ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఇంటింట ప్రచారం



**ప్రజాపక్షం/గజ్వేల్ :** మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా మంగళవారం సాయంత్రం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గజ్వేల్ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు గజ్వేల్ అభివృద్ధి కోసం ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా కండ్ల ముందు కనబడుతున్న గజ్వేల్ అభివృద్ధిని చూసి అండగా నిలవాలని, అధిక మెజారిటీ సాధిస్తేనే పార్టీ అధినేత, ఇక్కడి ఎమ్మెల్యే కేసీఆర్ గౌరవ మరింత పెరుగుతుందని, ఇందుకోసం పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరుణ భూపాల్ రెడ్డి కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## వర్ధన్నపేట ఎంఎల్ఎ కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** బీజేపీ, బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దని కాంగ్రెస్‌తోనే కార్పోరేషన్‌లో విలీనమైన గ్రామాలు అభివృద్ధి సాధ్యమవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం తన నివాసంలో 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఏఐసీసీ ఇన్‌ఛార్జి రవీంద్ర దాల్వ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించిన నరేంద్ర మోడీని మతోన్మాదం ముసుగులో దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీని ఇంటికి సాగనంపాలన్నారు. అంతేకాకుండా మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ నాయకులు కుట్ర పన్నుతున్నారు. అభివృద్ధి పనులు చేయని ఆరూరి రమేశ్‌కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తోనే డివిజన్లు, గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బూర సారంగపాణిగౌడ్, డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ఎంపిగా గెలిపిస్తే వరంగల్‌ను అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** ఎంపీగా గెలిపిస్తే వరంగల్ లోక్‌సభా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బీజేపి వరంగల్ లోక్‌సభ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆరూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపికి ఓటు వేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, తాను గెలిచిన వెంటనే మామునూరు ఏయిర్ ఫోర్టును పునరుద్దరిస్తనని, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను ఆధునీకరిస్తానని అన్నారు. వరంగల్ ను ఐటి హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, కాజీపేట నుండి పరకాల మీదుగా భూపాలపల్లికి రైల్వే లైన్‌కు కృషి చేస్తానని చెప్పారు. మిర్చి,పసుపు తదతర పంటలు అధికంగా పండే వరంగల్‌లో వ్యవసాయానికి అనుసంధానంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయిస్తానని, గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి పనులను చేస్తానని చెప్పారు.తనపై పోటీ చేసే ఇద్దరు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు స్థానికులు కాదని, ఒకరు ఆంధ్రాకు చెందిన వారైతే మరొకరు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన వారని అన్నారు. తాను భూ కబ్జాదారునని కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే దుష్ప్రచారం చేస్తున్నారని, తాను ఎక్కడ భూకబ్జా చేశానో ఆదారాలు చూపాలని అన్నారు. కడియం శ్రీహరి జిల్లాలో సీదీర్ఘ కాలం మంత్రిగా ఉండి చేయని అభివృద్ధి నేడు ఆయన కూతురు కడియం కావ్యను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒక సాదారణ వ్యక్తిగా, ఉపాధ్యాయునిగా సాజకీయాలలోకి వచ్చిన కడియం శ్రీహరికి నేడు ఇన్ని కోట్ల ఆస్తులు, భవనాలు ఎక్కడి నుండి వచ్చాయో చెప్పలని అన్నారు. కడియం శ్రీహరి ధళితులను జిల్లాలో ఎన్నడూ ఎదగనివ్వలేదని, గత ఎన్నికలలో వర్ధన్నపేటలో తన ఓటమికి కూడా కారణమయ్యారని, స్టేషన్ ఘన్‌పూర్‌లో డాక్టర్ రాజయ్యకు సీటు రాకుండా అడ్డుపడ్డారని, రాజయ్యను అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య గుంటూరుకు చెందిన నజీరుద్దీన్‌ను వివాహం చేసుకుందని, ఆమె ఎస్సీ కాదని, దీనిపై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు సార్లు వరంగల్ పర్యటనకు వచ్చారని అన్నారు. ఈ మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశధికారి బోళ్ల అమర్, ఐజేయు రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, వరంగల్ జిల్ల అధ్యక్షులు మెండు రవిందర్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్కా దయాసాగర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రసంగాలు తప్ప చేసిందేమి లేదు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** దేశ ప్రధానిగా మోదీ ప్రసంగాలు చేయడం తప్ప ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదని మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ అన్నారు. ఆకునూరి మురళీ చేపట్టిన జాగో తెలంగాణ మేలుకో ఓటర్ చైతన్య బస్సు యాత్ర మంగళవారం జనగామకు చేరుకుంది. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీకి అభివృద్ధి అంటే ఇతర దేశాలు తిరగడం, ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైయివేట్‌కు అప్పగించడం అనుకుంటున్నాడన్నారు. నిజమైన అభివృద్ధి అంటే విద్యా, వైద్య, నిరుద్యోగ యువతకు ఉపాధి అనే విషయం అయనకు తెలియడం లేదన్నారు. ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న మోదీ ఉన్న ఉద్యోగాలు ఊడబీకారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైయివేట్ వ్యక్తులకు కట్టబెడుతూ నిరుద్యోగుల దేశంగా మార్చారని మండిపడ్డారు. కులం, మతం అన్నం పెట్టవని విద్య మాత్రమే తెలివితో పాటు బతుకుదెరువు చూపుతుందన్నారు. మందిరాలు నిర్మాణం చేయడం, రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం కాదని, యువతకు ఉపాధి చూపాలన్నారు. నేటికి గ్రామీణ ప్రాంత ప్రజలకు నాన్యమైన వైద్యం అందడం లేదన్నారు. అందుకే కేంద్రంలో మోదీని ఓడించాలని పిలుపునిచ్చారు.

## మాజీ ఎంపిటిసి బిజెపిలో చేరిక...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** చిన్నకోడూర్ మండలం ఇబ్రహీంనగర్ గ్రామ మాజీ ఎంపిటిసి ఎద్దు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి వేణు గోపాల్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మెదక్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో పార్టీలో చేరినారు. మాజీ ఎంపిటిసి ఎద్దు శ్రీనివాస్‌తో పాటు చిన్నకోడూర్ మండలానికి చెందిన జవాజి కృష్ణగౌడ్,అల్లీపూర్ గ్రామానికి చెందిన రాకేష్,దేవిరెడ్డి, బాలయ్య, సాగర్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రఘునందన్‌రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూర్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు సంపత్, సందీప్ పాల్గోన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

### డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్



**ప్రజాపక్షం/పాపన్నపేట :** కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను త్వరలో అమలు చేస్తాం. కాంగ్రెస్ పార్టీని నమ్మండి అంటూ డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, పాపన్నపేట ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉదయం సాలెం చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్ద వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా పది ఎకరాల లోపు రైతులకు అందించామన్నారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీతో పాటు వివిధ గ్యారెంటీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా పనిచేస్తున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో నీలం మదు గెలుపు ఖాయమని వారు అన్నారు. వీరి వెంట కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిరలాక్ష్యప్ప, మండల కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, నాయకులు నరేందర్ గౌడ్, ముశేటి కిష్టయ్య, ఆబేద్, దస్తగిరి దోష నీసంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** గత పది ఏళ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని కొత్తపల్లిలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మంగళవారం కొత్తపల్లిలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జగన్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం చేశారు. గతంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పథకాలను ఎండగడుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎక్కడికి వెళ్లినా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, ఏడుపాయల డైరెక్టర్ మనోహర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 2,66,000 నగదు పట్టివేత



**ప్రజాపక్షం/కొహెడ :** సర్ప్రైజ్ వాహనాల తనిఖీలలో 2,66,000 నగదు సీజ్ చేయడం జరిగింది.కొహెడ ఎస్ఐ తిరుపతి సిబ్బందితో కలిసి గొట్లమిట్ట గ్రామ శివారులో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చింతలపల్లి రమణ వాహనంలో 2,00,000 రూపాయలు, బొమ్మదేవేన శ్రీనివాస్ వాహనంలో 66,000 వేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్తుండగా డబ్బులు సీజ్ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సిద్దిపేట పట్టణంలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరుగుతుందన్నారు.అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించి డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.

## వడ్ల కొనుగోలు తనిఖీ చేస్తున్న కమిషనర్



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధ్యానం యొక్క డబ్బులు మూడు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ప్రస్తుత వాతావరణం దృష్ట్యా రైతులందరికి టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ సప్లై జిల్లా అధికారి హరీష్, డిఎస్ఓ తనూజ, డిఆర్‌డిఓ జయదేవ్, ఏపీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెస్ అధ్యక్షురాలు సౌజన్యరెడ్డి పాల్గొన్నారు.

## ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం/కొండపాక :** ఉమ్మడి కొండపాక మండల కేంద్రంలోని దుద్దెడ, వెలికట్ట, ఆరెపల్లి, రవీంద్రనగర్, గ్రామాలలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు, విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100రోజుల లోపు ఆరు గ్యారెంటీలలో అమలు చేసిన 5గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిన్న శ్రీనివాస్, బూరుగుల సురేందర్, కొయ్యడ వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లికార్జున్, పంజా అఖిల్, తిరుపతి, కొమురయ్య, చిరంజీవి, పాలా రాజు, నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకే మా ఓటు...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** అభివృద్ధికి పట్టం కట్టాలంటే బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని మాజీ ఆత్మ కమిటి డైరెక్టర్ కనకమల్లయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంకుష్ వలీ అన్నారు. బుధవారం మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులను కలిసి ప్రచార కరపత్రాలను అందజేయగా గౌడ సంఘం నాయకులు తమ సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ పార్టీకు ఉంటుందని తెలిపినట్లు వారు చెప్పారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.